Oxford Grammar School

27.12.2014

ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ 34వ క్రీడోత్సవాలు ఈరోజు పాఠశాల మైదానంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మహ్మద్ అహసీన్ అబీద్, ఐఎఎస్, అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ఛైర్‌పర్సన్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్, హైద్రాబాద్, శ్రీ వి.బి. కమలాసన్ రెడ్డి, ఐపిఎస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, (సెంట్రల్ జోన్) హైదరాబాద్, ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ ఛైర్మన్ శ్రీ ఎమ్. మురళీధర్ రావు, వైస్ ఛైర్మన్ శ్రీమతి ఎమ్. ప్రార్థన, శ్రీ సయ్యద్ సాబీర్, సెక్రటరీ, శ్రీ కె. ప్రభాకర్, డైరెక్టర్, ప్రధానోపాధ్యాయినులు శ్రీమతి వజ్రకుమారి, శ్రీమతి ఫమీదా షమీమ్, శ్రీమతి రామాంజులగారు వేదికనలంకరించారు.

శ్రీ వి.బి. కమలాసన్ రెడ్డి, ఐపిఎస్, శ్రీ మహమ్మద్ అహసీన్ అబీద్, ఐఎఎస్ గార్లు క్రీడోత్సవ దివ్వెను వెలిగించి క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కవాతు, వందన స్వీకారం నిర్వహించారు. ముఖ్య అతిథి శ్రీ కమలాసన్‌గారు మాట్లాడుతూ పిల్లల ఆటపాటలు, వారి ఉత్సాహం, వీటికి కారణమైన యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు కేవలం విద్యాపరంగానే కాకుండా క్రీడలలో పాల్గొనాలని, అప్పుడే వారికి మానసిక వికాసం కలుగుతుందన్నారు.

శ్రీ మహమ్మద్ అహసీన్ అబీద్, ఐఎఎస్ గారు మాట్లాడుతూ పిల్లలు, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సలహాలను, సూచనలను గౌరవించాలని, వారి అభివృద్ధికోసం విద్యాసముపార్జనలోనే కాకుండా క్రీడల్లో కూడా రాణిస్తే పిల్లలలో మానసిక మరియు శారీరక వికాసం పెరుగుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో తమ ప్రతిభను చూపించారు. తదనంతరం విజేతలకు బహుమతి ప్రధానం తదనంతరం పాఠశాలలో దీర్ఘకాలం సేవలందించిన ఉపాధ్యాయులను సన్మానించారు. వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

**సయ్యద్ సాబీర్**

సెక్రటరీ,

ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్